# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 07అక్టోబర్ 2024,
పేజీలు 05


## ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మరమ్మత్తు పనులు

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్**





**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**


జిల్లాలోని సిర్పూర్-టి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 30వ తేదీన హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ బాలుగా ఉన్నత పాఠశాలలో రాత్రి బస చేశారని, ఆ సమయంలో పాఠశాల వసతి గృహ పరిసరాలు, గదులు, సౌకర్యాలను పరిశీలించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం దసరా సెలవుల నేపథ్యంలో పనులను వేగవంతం చేసి పాఠశాల పునః ప్రారంభించే సమయానికి పూర్తి సౌకర్యాలతో సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.

## గత ప్రభుత్వాలు ఇచ్చిన విధంగానే లాభాల వాటా చెల్లింపు

**- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**మందమర్రి టౌన్, అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్.**

గతంలో కూడ సింగరేణి సంస్థకు వచ్చిన స్థూల లాభం గత ప్రభుత్వాలు చెప్పలేదని, పెట్టుబడులు తీయగా, మిగిలిన లాభాన్ని కంపెనీకి వచ్చిన లాభాలుగా చూపించి, కార్మికులకు లాభాల వాటాను ఇవ్వడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా మొత్తం లాభాలు చూపిస్తూ, దానిలో పెట్టుబడులు పోను, మిగిలిన దానిలో 33 శాతం లాభాల వాటా ఇస్తుంటే కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మండిపడ్డారు. మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథిగా సీతారామయ్య హాజరై మాట్లాడుతూ ఏఐటియుసి కృషితోనే లాభాల వాటా సాధించామని, కొన్ని కార్మిక సంఘాల నాయకులకు అవగాహన లేకన మాపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లాభాల వాటా పై ఏమైనా లోపాలుంటే చర్చకు తాము సిద్ధమని, ఇప్పటికైనా కార్మికులను తప్పు దోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఒప్పంద కార్మికులకు కూడ లాభాల వాటా నుండి పది వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరగా, 5 వేలు మాత్రమే ఇచ్చేందుకు అంగీకరించారని, ఏది ఏమైనా కాంట్రాక్ట్ కార్మికులకు ఒక హక్కు సాధించారని, భవిష్యత్తులో వారి వేతనాలు పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు జెట్టి మల్లయ్య, నాయకులు మర్రి కుమార్, యాదవ్, ప్రభాకర్, ఆంటోని దినేష్, ఎస్ సంపత్, గుమ్మడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్-2024 కార్యక్రమము

**- యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్-2024 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఆదివారం సిఎం కప్ ర్యాలీ జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక మంచిర్యాల చౌరస్తాలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ లతో కలిసి ఆమె ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి కలెక్టర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మంచిర్యాల చౌరస్తా నుండి ఎన్టిఆర్ మినీ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ 2024 టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు నిర్మల్ పట్టణానికి వచ్చిన టీం సభ్యులు రాష్ట్రంలోని 33 జిల్లాలలో పర్యటిస్తారని అందులో నిర్మల్ నాలుగవ జిల్లా కావడం విశేషం అని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడాకారులను ప్రోత్సహించేందు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్రామీణ యువత క్రీడాకారులుగా రాణించేలా రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో క్రీడలను నిర్వహించడం జరుగతుందన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి. ఈశ్వర్, డి.వై.యస్.ఓ బి. శ్రీకాంత్ రెడ్డి, పెటా ప్రెసిడెంట్ భూక్య రమేష్, ఒలంపిక్ సంఘ ప్రతినిధులు శ్రీధర్ రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.








## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ తానూర్ మండల చైర్మన్ గా రాజు ఎంపిక

**తానూర్,అక్టోబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తానూర్ మండల చైర్మన్ గా రాజును ఎంపిక చేసి ఐడి కార్డు,అనుమతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్,ముధోల్ నియోజకవర్గం వైస్ చైర్మన్ పెంటాజీ,కుంటాల మండల చైర్మన్ సూర్యవంశి సాయి, వైస్ చైర్మన్ ముత్తేష్,భైంసా మండల వైస్ చైర్మన్ టి.వెంకటేష్ పాల్గొన్నారు.



సూర్య

సోమవారం 07 అక్టోబర్ 2024

# విజయదశమి ఉత్సవాలకుభారీఏర్పాట్లు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాకేంద్రంలోని ఉత్తరవాహినీ నది తీరాన వెలిసిన వీరంజనేయ స్వామి అలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబరు 12 విజయదశమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ట్లు.కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విజ దశిమి సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ విజయదశమి రోజున ఆలయంలో ఉదయం స్వమి వారికి ప్రత్యేక పూజలు , సాయంత్రం 5 గంటలక శమీవృక్ష పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయదశమి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయకమిటి ప్రతినిధులు. పిన్న వివేక్, గడ్డల వెంకటేషం, ఏకీరాల శ్రీనివాస్, చిలుకూరి రాధాకృష్ణ చారి,



ఇరుకుల్ల సుధాకర్, డాక్టర్ రమేష్, వనం మధుకర్, నారాయణ మూర్తి ,లక్ష్మణ మూర్తి, నరసింహ స్వామి, కృపాల్, బెతూ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఎస్సై మాధవ్ గౌడ్


తిర్యాణి , సూర్య మేజర్ న్యూస్

తిర్యాణి మండలంలో ని చింతపల్లి గ్రామంలో ఇంట్లోనే గుడుంబా తయారు చేస్తున్న పున్నం అనే వ్యక్తిని పట్టుకున్నట్లు తిర్యాణి ఎస్సై మాధవ్ గౌడ్ తెలిపారు.పున్నం అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా ఇంట్లోనే గుడుంబా తయారు చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం. మేరకు ఈరోజు ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇంట్లోకి వెళ్లి తనిఖీ చేయగా పున్నం గుడుంబా తయారు చేస్తూ కనిపించాడని వెంటనే అతన్ని పట్టుకొని తయారీకి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేసి పున్నం పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలచే కుంకుమ అర్చన

**బోథ్ , అక్టోబర్ 6 , సూర్య మేజర్ న్యూస్ :**

నేరడిగొండ మండల కేంద్రంలో దుర్గా మాత మండపం వద్ద వివహిత మహిళలు కుంకుమ అర్చన నిర్వహించారు.నాల్గవ రోజున దుర్గా దేవి లలిత దేవి రూపం లో దర్శనమిస్తుంది.శరన్నవరాత్రులలో దుర్గా దేవి వివిధ రూపాలలో దర్శనమిస్తుంది.తొలి రోజు శైల పుత్రిగా రెండవ రోజు బాల త్రిపుర



సుందరిగా మూడవ రోజు గాయత్రీదేవిగా నాల్గవ రోజు లలిత దేవిగా ఐదవ రోజు సరస్వతిదేవిగా ఆరవ రోజు అన్నపూర్ణ దేవిగా ఏడవ రోజు లక్ష్మీదేవిగా ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా తొమ్మిదవ రోజు మహిషశురామర్ధిని దేవిగా మాత దర్శనమిస్తుంది.

## దుర్గామాతకు సౌండ్ సిస్టం బహుకరించిన ఉద్యోగులు

**భైంసా రూరల్,అక్టోబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని వానల్ పహాడ్ గ్రామంలో చింత చెట్టు కాండంలో స్వయంభూగ వెలసిన దుర్గామాత ఆలయం కొరకు వానల్ పహాడ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున సుమారు 54,000 రూపాయల విలువైన మైక్ సిస్టం(500 వాట్స్ గల ఆహూజా



కంపెనీ ఎంప్లీఫైర్,400 వాట్స్ గల ఆహూజా కంపెనీ స్పీకర్,రెండు వైర్ లెస్ మైకులు,ఒక వైరుతో కూడిన మైకు,స్టాండు)ను అందజేశారు. మొదలైనవి).ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు కదారి దశరథ్,గణపతి,భోజరాం,అట్టోలి భూమన్న,శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి,అంజయ్య,సోనా గాంధి,ఆలయ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి,గణేష్ పటేల్, నరేందర్,భోజరాం,సిరిమణి భోజన్న తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గ నవరాత్రులు

**తిర్యాని,సూర్య మేజర్ న్యూస్**

తిర్యానీ మండలంలోని గౌడ సంఘం మరియు ఆర్య వైశ్య సంఘ, హనుమాన్ మందిర్ లో నిర్వహిస్తున్న దుర్గ నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్దల మధ్య కొనసాగుతున్నాయి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా నవరాత్రి కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిర్యాణి ఎస్సై



తిగల మాధవ్ గౌడ్, దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, ఆర్యవైశ్య సంఘం, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బోథ్ మండల వాసికి

## జాతీయ అవార్డు

**బోథ్,అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

స్వామి వివేకానంద జాతీయ అవార్డు 2024అందుకున్న బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాజ్ కుమార్ బాశెట్టి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన దక్షిణ భారతదేశ (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక ,తెలంగాణ, పాండిచ్చేరి )బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదవ రచయితల సమ్మేళనంలో అవార్డును బిఎస్ఏ. జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. గుండెపోటు వచ్చినప్పుడు చేయవలసిన (సిపిఆర్ )సైబర్ క్రైమ్ నేరాలు ,పర్యావరణ పరిరక్షణ , నవ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయుని పాత్ర ,స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశం ,చరిత్రకు సజీవ సాక్షాలు నాణాలు, ఆడపిల్లల ఆవశ్యకత వారిని చదవనివ్వండి వారిని ఎదగనివ్వండి అంశాల పైన చేస్తున్న సామాజిక సేవను దృష్టిలో పెట్టుకొని అవార్డును ఇస్తున్నట్లు పేర్కొన్నారు.




# సంకల్ప బలం సమిష్టి కృషి

**- భవిష్యత్కు భరోసా - ఈ యువత - యువతలో ఆధ్యాత్మికత అలవరుస్తు - చెడు అలవాట్లకు యువత దూరం చేస్తు - ఎన్నో గ్రామాలకు ఆదర్శంగ నిలుస్తున్న బోథ్ దుర్గ కమిటీ సభ్యులు**

**బోథ్, అక్టోబర్ 6,సూర్య మేజర్ న్యూస్**

దసరా సెలవులు వచ్చాయంటే చాలు గ్రామాల్లోని యువత ఆటలుఆడడం బాలదురుగ తిరగడం, సమయం వృధాగా గడిపేవారు. దాదాపు గా చాలా ఊళ్లలో ఇదే తంతు. అంటే బాధ్యత



లేకుండా బలాదురుగా తిరగడమే అన్నట్టు తయారైన సమయం బోథ్ మండల కేంద్రం లోని కొందరు యువకులు దుర్గ కమిటీ ఏర్పడి సమాజం పట్ల సంస్కృతి సంప్రదాయాల పట్ల ఉన్న బాధ్యతను మరిచిపోలేదని మరోసారి రుజువు చేసి చూపించారు.

### యువతకు ఆధ్యాత్మికత అలవరుస్తూ...

బాధ్యత మరిచి బలహీనతలను అధిగామించలేక బాలదుర్ గా ఉన్న యువకులను భక్తి మార్గం వైపు మల్లించి, వారికి ఒక మంచి దిశా నిర్దేశం చేస్తున్నారు. నవరాత్రులు అంటే తమకు సంబంధించిన విషయం కాదన్నట్టు భావించి, అది కేవలం తాతలు తండ్రుల పని అనుకునే పరిస్థితి నుంచి నేడు నవరాత్రులు జరపడం తమ కర్తవ్యం గా భావించేంత గా మార్పు తెచ్చారు.

### అంబరానంటే సంబరాలు...

పదిహేను సంవత్సరల క్రిందట కేవలం 15 మంది యువకుల తొ మొదలై నేడు 500 మంది తొ దుర్గ కమిటీ గా ఏర్పాటు చేసి నవరాత్రులు పూర్తి నిష్టతో చేయడమే కాకుండా, దసరా రోజు జరిగే మహిషాసుర పార్టీ కార్యక్రమాన్ని చూడ్డానికి రాష్ట్ర నలు నలుమూలల ఎక్కడున్నా సరే భాష మీ రోజుకు మండల అచ్చి తీరాల్సిందే అంటే, వీరి కార్యక్రమ నిర్వహణ ఎంత అద్భుతంగా ఉంటుందో మనం ఊహించుకోవచ్చు.

### ఎన్నో గ్రామాలకు ఆదర్శంగా...

దుర్గా కమిటీ యువకుల భక్తిశ్రద్ధలు, అంకితభావంతొ గ్రామంలోని యువతను ఏకతాటికి పైకి తీసుకురావడంతొ పాటు 20 లక్షల వరకు విరాళాలు సేకరించి ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రులు జరపడానికి, స్థలం కొనుగోలు చేసి శాశ్వతమైన షెడ్డును నిర్మించడం జరిగింది.ఊర్లో వచ్చిన మార్పుని గమనించిన చుట్టుపక్కల గ్రామ ప్రజలు, ముఖ్యంగా యువత వారి ఊర్లలో కూడా దుర్గా నవరాత్రులను జరుపుకోవడం మొదలుపెట్టారు.

### నేటి యువత పైననే ఉన్నది...

- పాలిక్ రమేష్ : దుర్గా కమిటీ అధ్యక్షుడు

- పాలిక్ రమేష్ : దుర్గా కమిటీ అధ్యక్షుడు





మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉంది. దైవభక్తితోనే యువతలో దేశభక్తి పెంపొందుతుంది. సత్ప్రవర్తన కలిగిన యువతే నేటి సమాజానికి మార్గ నిర్దేశం చేయగలుగుతారు.

## ఆదివాసి గ్రామంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారిచే వైద్య శిబిరం ఏర్పాటు

**తలమడుగు అక్టోబర్ 6 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని పాల్సి బి గ్రామంలో ఆంధ్రప్రదేశ్



,తెలంగాణ రాష్ట్రాల చెందిన మహారాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు, పాల్సి బి, తాండ, కోసాయి, పల్సికే, దేగమా, కప్పర్ దేవి తదితర గ్రామాల 300 మంది ప్రజలు వివిధ రకాల పరీక్షలు చేయించుకుని ఉచిత మందులను పొందారు, గిరిజన గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని, మహారాష్ట్ర



బ్యాంకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కాంతారావు అన్నారు, ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఆల్ ఇండియా యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కాడే స్వామి నిర్వహణలో గిరిజన గ్రామాల్లో ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవాలని, నిర్ణయించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, అలాగే యూనియన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూనియన్ యూత్ ప్రెసిడెంట్ ఎం రవీందర్ నాథ్, శేఖర్, పంచాయతీ కార్యదర్శి సచిన్, తలమడుగు శాఖ మేనేజర్ శ్రీకాంత్, శ్రీనివాస్, డాక్టర్లు విజయ సారథి, నిఖిల్, పిల్లల వైద్య నిపుణులు హేమలత, గైనకాలజిస్ట్ చరిత, గ్రామ మహాజన్ పటేల్, లచ్చరం ,పూసంబాపురావు ,కిసాన్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**చింతలమానేపల్లి, అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024-ప్రాథమిక సభ్యత్వ నమోదు చివరి అంకంలో భాగంగా వచ్చే పది రోజులు కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, సభ్యత్వ నమోదు ఇన్చార్జి మనోహర్ గౌడ్, మాజీ జడ్పీటిసి ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాదిగ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

**జన్నారం, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల మాదిగ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండుకూరి ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా జంగం రవి,




ఉపాధ్యక్షులుగా బచ్చల కృష్ణ, కోశాధికారిగా మంద రాజేష్, ప్రచార కార్యదర్శిగా ముల్కల్ల రమేష్, సంయుక్త కార్యదర్శిగా మొలంగిరి చంద్రయ్య, సలహాదారులుగా కుంటల దుబ్బయ్య, కత్తెరపాక రాజేష్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని సంఘం పెద్దలు సన్మానించి అభినందించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**జన్నారం, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్ :**

ఎంబీబీఎస్ సీటు సాధించిన జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమాల్ల ఎల్లయ్య చిన్న కూతురు నాగమణిని గల్ఫ్ కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సహకారంతో కష్టమైన ఇష్టంతో చదివి ఏకంగా ఎంబిబిఎస్ సీటును నాగమణి సాధించడం హర్షించదగ్గ విషయమని గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు మద్రిపల్లి అంజయ్య, ఖాదర్ ఖాన్, ఎరుకల రమేష్ గౌడ్



లు అన్నారు. సన్మానించిన వారిలో భూతం శ్రీనివాస్, తిరుపతి, హసన్, మేడిశెట్టి రవి, మహమ్మద్ అలీమ్, అబీబ్ , శేఖర్ తదితరులు ఉన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీలు

**చింతలమానేపల్లి, అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా గ్రామంలో ధమ్మచక్ర పరివర్తన్ 68వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం విజయ దశమి దసరా సందర్భంగా నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను కౌటాల మాజీ ఎంపీపీ బాసర్కార్ విశ్వనాథ్, చింతలమానేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలమానేపల్లి ఎస్ ఐ ఇస్లవత్ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లడుతూ డబ్బా గ్రామ యువకులు విజయ దశమి పురస్కరించుకుని 68వ ధమ్మ చక్రవర్తి దినోత్సవం సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన డబ్బా గ్రామ యువకులను కమిటీ సభ్యులను అభినందించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ఊరికి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు అడ్వకేట్ దుర్గం విజయ్, మండల రూపకర్త రక్తం పాపయ్య, మహర్ కమిటీ సంఘం తాలూకా అధ్యక్షులు బండు, కమిటీ సభ్యులు చింటూ, శ్రీకాంత్, కళ్యాణ్, శ్రీవర్ధన్, అజయ్, అన్నమయ్య, ఆదర్శ్, హరీశ్, సందీప్, సన్నీ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచికల్పేట్ మండలంలో ఘనంగా గాంధీ జయంతి ఎంపీడీవో ఆల్బర్ట్

**పెంచికల్పేట్,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని 12 గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారి మరియు గ్రామస్తులతో పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగిందని మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం గ్రామ స్వరాజ్య నిర్మాణం కోసం ప్రభుత్వాలు ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ నేడు అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది అన్నారు అనంతరం స్వాతంత్రానికి ముందు పుట్టినటువంటి సిటిజన్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి వారి గత జ్ఞాపకాలు స్వాతంత్ర అనంతరం అనుభవించినటువంటి అభివృద్ధి ఫలాలపై మరి జ్ఞాపకాలను తెలిపారు ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది ఇందిరా క్రాంతి పథం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న పశువులను పట్టుకొని గోశాలకు పంపిన ఎస్ ఐ.



**పెంచికల్పేట్,06అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతం లో నమ్మదగ్గ సమాచారం మేరకు లోడపల్లి గ్రామ శివారు పరిధిలో మహారాష్ట్ర గడుచారెల్లి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న 4 నాలుగు కంటైనార్ లారీలను ఎస్ కొమరయ్య వారి సిబ్బంది తో సోదా చేయగా పశువులు లభించడంతో వాటిని పారశీలించగా 21 చనిపోగా మిగిలిన 120 పశువులను కోసిని గ్రామ సమీపంలోని రాధా గోపాలం గోశసలకు తరలించారు.డ్రైవర్ ఎం.డి, రంగవల్లి,కృష్ణ మరియి సోహిద్ శారీప్ తదితరులపై కేసు నమోదు చేసినట్టు మరియి మరో ఇద్దరు పరారి లో ఉన్నట్టు చెప్పారు త్వరలోనే వారిని పట్టుకొని శిక్ష పడేలా చేస్తమన్నారు.

## బెల్లంపల్లి సిఎస్ఐ పారశాల 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**బెల్లంపల్లి, అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్నంలోని సిఎస్ఐ ఉన్నత పాఠశాలలో 2001-2002 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు ఒకరినొకరు పలకరించుకుంటూ పూర్వపు అనుభూతులను పంచుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యేకంగా గౌరవించి ఆనంద ఉత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆత్మీయంగా జరుపుకున్నారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
సోమవారం 07 అక్టోబర్ 2024

## వడ్డెర కులానికి చెందిన ఓబన్నకు తగినంత గుర్తింపు లభించలేదు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**






సంచార జాతి వడ్డెర కులానికి చెందిన ఓబన్నకు తగినంత గుర్తింపు లభించాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది రాజలింగు మోతె అన్నారు. ఆదివారం వడ్డెర ఓబన్న వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా వడ్డెర ఓబన్న విరోచిత పాత్రను పోషించాడని, తనను చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. భయమెరుగని సంచార జాతికి చెందిన వడ్డెర ఓబన్న సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాన్ని ఊచ కోత కోసి పరుగులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు ఓబన్న అని కొనియాడారు. ఓబన్న వీరత్వాన్ని చరిత్రలో తక్కువ చేయడాన్ని ఈరోజు వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్యసమాజం మొత్తం ఆలోచిస్తుందన్నారు. కనీసం ఇప్పటికైనా, స్వతంత్ర వీరుడు వడ్డెర ఓబనకు తగినంత గుర్తింపు లభిస్తే, వడ్డెర కులానికే కాదు, బలహీనవర్గాలందరికీ గౌరవం లభిస్తుంది అన్నారు. అతను త్యాగాలు భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలన్నారు.

## రామకృష్ణాపూర్ లో పర్యటించిన చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూర్ నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీ, రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే 1, మార్కెట్ ఏరియాలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కొలువుతీరిన దుర్గామాతను ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, అనంతరం 12 వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు ఓదెలు యాక్సిడెంట్ లో గాయపడగా వారిని పరామర్శించారు, అలాగే రామకృష్ణాపూర్ సాక్షి దినపత్రిక సీనియర్ పాత్రికేయులు పొన్నాల సుమన్ తండ్రి పొన్నాల విజయ రావు ఇటీవల స్వర్గస్తులవుగా వారి ఇంటికి వెళ్లి అతని చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, పరామర్శించిన పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా రమేష్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, అనిల్ రావు, జిలకర మహేష్, ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కడ్తాల్ లో ఘనంగా గంగనీళ్ల జాతర

**సోన్, అక్టోబర్ 6 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో ఆదివారం గంగనీళ్ల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం గిన్నూర్ గ్రామానికి చెందిన పోచమ్మ తల్లి ఆభరణాలకు శనివారం సాయంత్రం గ్రామస్థులు ఘన స్వాగతం



పలికారు. ఆదివారం తెల్లవారుజామున సోన్ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆభరణాలను శుద్ధి చేశారు. అనంతరం పాదయాత్రగా గ్రామానికి చేరుకున్నారు. మహిళలు మంగళ హారతులు, బాజాభజంత్రీలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడాలని వేడుకున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీడీసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత మహాసంకల్పయాత్ర



**మంచిర్యాల రూరల్ , అక్టోబర్ 6 , సూర్య మేజర్ న్యూస్.**

వనిత వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం 108 కలశాలతో దుర్గామాత మహాసంకల్ప శోభాయాత్రని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, అడ్వకేట్ మరియు సైకాలజిస్ట్ రంగు వేణు కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయం నుంచి హిందీ హై స్కూల్ గ్రౌండ్ వరకు కొనసాగింది.

అనంతరం అమ్మవారికి అభిషేకం, లలిత సేవా సమితి వారిచే దుర్గామాత అష్టోత్తర శతనామావళి పారాయణం, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరితో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అమ్మవారి నవరాత్రుల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం రావటం వల్ల ఆడపిల్లల క్షేమం కోరుతూ, వారు ఆది పరశక్తులుగా మారి వారిని వారు రక్షించుకునేల దృడంగా తయారవ్వాలని, అలాగే ప్రతీ మనిషిలో పేరుకు పోతున్న చెడు సంహారించబడాలని కోరుతూ సర్వేజనా సుఖినోభవంతు అనే సంకల్పం తో ఈ కార్యక్రమం నిర్వహించమని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిత వాక్కు కో ఫౌండర్స్ తాళ్లపల్లి కవిత. కుర్మా సునీత, జ్యోత్స్న చంద్రధత్, చందన, చిగురు మంజుల, తణుకు తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



## అడెల్లి అమ్మవారికి చేనేత పట్టు చీరెను సమర్పించిన పద్మశాలీలు

**సారంగాపూర్ అక్టోబర్ 6 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం లోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం అడెల్లి మహా పోచమ్మ అమ్మవారికి ఆదివారం గంగనీళ్ల జాతర సందర్భంగా ఉదయం ఆరుగంటలకు అమ్మవారికి పుట్టింటి చీరే.సారె గా పద్మ



శాలి వంశస్థులు సమర్పించగా ఆలయ పూజరి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలుగా ఉండేలా చూడాలని అమ్మవారికి మ్రొక్కుకున్నారు. అనంతరం , మాట్లాడారు.. అడెల్లి పోచమ్మ పద్మశాలిలా ఆడబిడ్డగా.. ప్రతి యేటా ఆనవాయితీగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ అధికారికంగా జాతర సందర్భంగా మొదటగా అమ్మవారికి పద్మశాలి వంశస్థులు చేనేత వస్త్రాలు సమర్పించేలా జి.ఓను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ, జిల్లా పద్మశాలి సంఘ సభ్యులు మండలంలోని ఆయా గ్రామాల పద్మ శాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**బెల్లంపల్లి టౌన్ అక్టోబర్ 6 సూర్య మేజర్ న్యూస్**

శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో సింగరేణి కాల రీస్ కంపెనీ ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో. హెచ్ డి ఎఫ్ సి,బ్యాంక్ సహకారంతో, నిర్వహించారు. శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ స్థాపించిన కొద్దికాలంలోనే ఈ సమాజంలో రక్తం లేదని కారణంతో ఏ ఒక్కరు మరణించకూడదని సంకల్పంతో, రక్తం లేక తల సేమియా, వ్యాధిగ్రస్తులు నిరంతరం జీవన్మరణ సమస్యలతో జీవిస్తున్నారు. అలాంటివారు మన జిల్లాలో అత్యధికంగా జీవిస్తు నారు వారిని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, తెలిపారు. అదేవిధంగా నేటి యువత పెడదారిన పట్టకుండా ఆరోగ్యవంతమైన సమాజం కోసం,రక్తదానం. నేత్రదానం. అవయవ దానం పైన అవగాహన పెంచుకుని. సమాజంలో స్ఫూర్తిదాయకంగా



జీవించాలన్నారు. మా శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ భవిష్యత్తులో అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతామని సమాజాభివృద్ధిలో మేము సైతం ముందుంటామని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 70 యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. రక్త దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. రక్తదాన శిబిరానికి సింగరేణి హాస్పిటల్ ను మాకు అవకాశం కల్పించినందుకు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్, సూపర్డెంట్ కి, సిబ్బందికి కృతజ్ఞతలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు తుమ్మల సురేష్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి రాహుల్ కోశాధికారి బింగి రాజశేఖర్. అట్ట సత్యనారాయణ రెడ్డి, మహమ్మద్ అక్బర్ బింగి సతీష్ , చెలిమల్ల మల్లేష్ గుజ్జ కిరణ్, తుమ్మల సాగర్ రెడ్డి, రెడ్ క్రాస్ బాధ్యులు మోహన్, నూనెటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**మందమర్రి టౌన్, అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్ .**


చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్ లు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాక వెంకట స్వామి కుటుంబం గత 70 సంవత్సరాలు నుంచి చెన్నూరు నియోజవర్గంలో, పెద్దపల్లి పార్లమెంట్ లో ఎన్నో సేవలు చేశారని, వారి కుటుంబాన్ని విమర్శించడం బాల్క సుమన్ కు తగదని అన్నారు. పెద్దపెల్లి ఎంపీగా, చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి బాల్క సుమన్ నీవు ఎన్ని అక్రమాలు, దోపిడీలు చేశావో తెలుసని అన్నారు. ప్రజలను, ప్రభుత్వ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెట్టించావో ప్రజలకు తెలుసని, కేటీఆర్ తో కుమ్మకై వందలాది లారీలతో ఇసుక దందా చేసి లక్షలాది రూపాయలు సంపాదించి అట్టి డబ్బులతో రాజ భోగాలు అనుభవిస్తూన్నావని ఆరోపించారు. బాల్క సుమన్ చేసిన అక్రమాలు అన్నీ తెలుసు కాబట్టి పోలీస్ అధికారులను, ప్రభుత్వ అధికారులను వాడుకుని, ఎలా బ్లాక్ మెయిల్ చేశావో అవన్నీ అందరికి తెలుసని, అలాగే హుజురాబాద్ లో ఏమి చేశావో, అలాగే మంచిర్యాలలో జరిగిన సందర్భం, పెద్దపల్లిలో జరిగిన సందర్భం ప్రజలందరికి తెలుసని గుర్తు చేశారు. నువ్వు ఎన్ని మాట్లాడినా ఎన్ని చెప్పినా నిన్ను ప్రజలు నమ్మరని, ప్రజలు నిన్ను అసహ్యించుకుని ప్రజలు ఎమ్మెల్యేగా వివేక్ ను గెలిపించారని అన్నారు. మరల వెంకటస్వామి, వివేక్, వంశీకృష్ణ ల మీద లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని, చెన్నూరులో పెద్దపల్లి పార్లమెంట్ లో ప్రజలు అడుగుపెట్టకుండా నిన్ను తరిమికొట్టే రోజులు ముందు ముందు ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సేవాలాల్, జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, ఎండి సుకూర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, మంకు రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వడ్లూరు సునీల్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు సొతుకు ఉదయ్, ఎండి ఇసాక్, చోటే మియా, జావిద్ ఖాన్, రాజు, రమేష్, రాజ్ కుమార్, మహేష్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ కోసం బిజెపిలో చేరండి

### - మోడీ నాయకత్వాన్ని బలపర్చందడి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి టౌన్, అక్టోబర్ 6 సూర్య ఆ మేజర్ న్యూస్,**

ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి తెలిపారు. హైందవ సంస్కృతి పరిరక్షణ కోసం బిజెపి కృషి చేస్తున్నదన్నారు. బెల్లంపల్లి మండలంలో లంబడితండ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా దుర్గామాత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఏమాజి మాట్లాడుతూ హిందూ ధర్మ గొప్పతనము గురించి వివరించారు. ప్రతి ఒక్క హిందువు బిజెపి సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు కోసం బిజెపి నీ బలపర్చాలని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీలో చేరి వికసిత భారత్ ను సాకారం చేయాలన్నారు. అందరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ చేసి సభ్యులుగా చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అజ్మీరా శ్రీనివాస్, దూది ప్రకాష్, శ్రావణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## విజయదశమికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని బంగల్పేట్ మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో దసరా ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నిర్మల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు



తరలి రానున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నందిగుండం దుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ పట్టణంలోని ప్రసిద్ధ నందిగుండం దుర్గామాత ఆలయాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ప్రజలు విజయ దశమిని ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుధాలు కలిగి ఉన్నటువంటి వ్యక్తి అరెస్ట్

### - ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , పట్టణ పోలీస్ స్టేషన్

**నిర్మల్ అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో అక్రమంగా మారణాయుధాలు కలిగి ఉన్నటువంటి వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు నిర్మల్ పట్టణ పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నిర్మల్ పట్టణంలో స్థానిక చింతకుంటవాడ కి చెందిన మెంగ రాజేష్ అను వ్యక్తి అల్ సౌద్ అరేబియన్ మండి అను రెస్టారెంట్ ను నడిపిస్తాడు. నిర్మల్ లో ఏదైనా గొడవలు జరిగినప్పుడు తనవంతుగా అడ్డు వెళ్లడానికి ఏదైనా మంచి ఆయుధం ఉండాలని భావించి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వద్ద తల్వార్ కొనుక్కున్నాడు. ఆ తల్వార్ ని తన షాపులో కౌంటర్ కింద దాచి ఉంచినాడు.



నిర్మల్ పట్టణ పోలీసు స్టేషన్ సిబ్బందికి వచ్చిన పక్కా సమాచారంతో ఆ తల్వార్ వేరే వద్ద దాచిపెట్టడానికి అతను వెళ్తూ ఉండగా అతన్ని పట్టుకొని ఆ తల్వార్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించనైనది.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**బెల్లంపల్లి, అక్టోబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని సర్వోదయ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఆదివారం, పట్టణంలోని తాపీ సంఘం భవన్‌లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. నాడు మా గురువులు నేర్పిన క్రమక్షిక్షణ మరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, సురమ్మ, రవి, భానేష్, నజేర్ లతో పాటు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులం పాల్గొన్నారు.



## ఆదివాసి కోలావర్ సేవా సంఘం నూతన మండల కార్యవర్గం ఎన్నిక

**చింతలమానేపల్లి అక్టోబర్ 6, సూర్యా మేజర్ న్యూస్**

మండలంలో కోలవార్ మన్నేవార్ సంఘం నాయకులు ఆదివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని కొలవార్ మన్నేవార్ పలు సమస్యలు చర్చించుకున్నారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందనీ రాష్ట్ర



అధ్యక్షులు బురుస పోషయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు ప్రాంతంలోని గిరిజనుల పైన ప్రజాప్రతినిధులు, గిరిజన అధికారులు, ఐటీడీఏ పీవో సవతి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఆదివాసుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఐటీడీఏ కేవలం ఆదిలాబాద్ జిల్లాకే పని చేస్తున్నట్లుగా కనిపిస్తుందని పిఓ ఎన్నడు తూర్పు ప్రాంతంలోని గిరిజనుల స్థితిగతుల అధ్యాయానికి రాలేదని విమర్శించారు. మా ప్రాంత ప్రజల ఓట్ల ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆదివాసి ఆదిమ జాతుల పైన చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. తూర్పు ప్రాంతంలోని చెన్నూరు, మంచిర్యాల్, బెల్లంపల్లి ఆసిఫాబాద్, సిర్పూర్ ఐదు నియోజకవర్గాల్లో ఉన్న ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తమ పద్ధతి మార్చుకొని ఆదివాసి గ్రామాల అభివృద్ధి విద్యా, వైద్యం వంటి మౌలిక వసతుల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆదివాసులతో ఐటీడీఏ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షునిగా పూజారి రామయ్య, అధ్యక్షునిగా గంట్ల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేకల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మీసాల, భగవాన్ ఉపాధ్యక్షులుగా బుర్రి రమేష్, రవి, ప్రచార కార్యదర్శిగా అస్తి సదయ్య, సహాయ కార్యదర్శిగా బండి బిక్షపతి, సంయుక్త కార్యదర్శిగా కొండపల్లి సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా డబ్బా తిరుపతి, కోశాధికారిగా ఎడ్ల శంకర్,యువజన విభాగం మండల అధ్యక్షునిగా బుర్రి రూపేష్ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల వెంకన్న ఉపాధ్యక్షులుగా ఎడ్ల ఇస్తారు తిరుపతి మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అనంతరం నూతనంగా ఎన్నికైన మన్నేవారి కోలావార్ మండల కార్యవర్గం యువజన కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షులు సుంకే కిష్టయ్య పదవి ప్రమాణ స్వీకారం చేయించారు.

### ఈడబ్ల్యూఎస్ రీజర్వేషన్ లతో

## బీసీ లకుఅన్యాయం

### - తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి

**భైంసా టౌన్,అక్టోబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేయకుండా ఈడబ్ల్యూఎస్ వారికి 10 శాతం రిజర్వేషన్ల ను ఏవిధంగా అమలు చేస్తారని తెలంగాణా బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని భైంసా పట్టణంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీలు కులగణన చేయాలంటూ ఉద్యమాలు చేస్తుంటే పట్టించుకోకుండ అగ్రకులాల ఈడబ్ల్యూఎస్ వారికి 10 శాతం రిజర్వేషన్లను ఏ పద్ధతిలో అమలు జరుపుతున్నారని అన్నారు. ఇటీవల డిఎస్సీలో బీసీలకు ఈడబ్ల్యూఎస్ వల్ల అన్యాయం జరిగిందని, ఈ విధానంపై రాష్ట్రా ప్రభుత్వం పునరాలోచించి బీసీలకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి న్యాయంకోసం ప్రణాళిక రూపొందించుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సమగ్ర కులగణన జరిగే వరకు రద్దు చేయాలని ప్రభుత్వానికి డిమాండు చేశారు.

